19వ వసంతంలోకి ...
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు 9

## ప్రజల పక్షాన నిలబడే బలమైన గొంతుకను

# అసెంబ్లీకి పంపండి

### ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బాబా ఫసీయుద్దీన్, మంత్రి సీతక్క



బోరబండ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపిస్తే మీ ఇంటికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో సరికొత్త అభివృద్ధి శకానికి నాంది పలికినట్లేనని మంత్రి సీతక్క బుధవారం బోరబండ, ఎన్ఆర్ఆర్ పురం, సైట్-1 కాలనీలోని ఆమె ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్‌ను మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడే బలమైన గొంతుకను అసెంబ్లీకి పంపి ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ పతాకాలను ఎగురవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, దనసరి అనసూయ, చైర్మన్‌లు బండ్ర శోభారాణి, ముువ్వ విజయ్ బాబు, ఏఐసిసి జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి, బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## హయత్ నగర్ పిఎస్‌ను సందర్శించిన డిసిపి

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం డిసిపి అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం కేసుల వివరాలపై ఆరా తీశారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్కు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ నాగరాజు గౌడ్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## శేరిలింగంపల్లి మాధవ హిల్స్‌లో నెలకొన్న

# సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాధవ హిల్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని ,

మిగతా 2లో



సూర్య
www.suryaa.com

గురువారం
23 అక్టోబర్ 2025

# అభివృద్దే లక్ష్యం - ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## క్రిస్టియన్ కాలనీ అభివృద్ధి పనుల శంఖుస్థాపనలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డి విజన్ అభివృద్ధే తన లక్ష్యమని, కాలనీలలో నెలకన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. నిరంతరం కాలనీల వాసులకు అందుబాటులో ఉంటు ప్రజా సంక్షేమమే పరమావధిగా తాను పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. డివిజన్ పరిదిలోని క్రిస్టియన్ కాలనీలో 14లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కాలనీ పై అంతస్తు నిర్మాణ పనులు, 39 లక్షల 50 వేల రూపాయల తో నిర్మించనున్న రోడ్డు పనులకు బుధవారం కార్పోరేటర్ కాలనీ వాసులతో కలిసి శంఖుస్థాపేన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ క్రిస్టియన్ కాలనీలో గతంలో నాలుగు కరెంటు ట్రాన్స్‌ఫార్మర్స్‌లు ఏర్పాటు చేశానని, రోడ్ నెంబర్ 5లో సమస్యలు నెలకొని ఉన్నాయని, ఆ పనులను త్వరిత గతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తు కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి వనస్థలిపురం డివిజన్‌లోని అన్ని కాలనీలకు కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పించానని, వనస్థలిని ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దడం కోసం ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు డి. హరీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి కోట కృష్ణయ్య, ఏఇ విఘ్నేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, మల్లికార్జుననగర్ కాలనీ ప్రసిడెంట్ నర్సిరెడ్డి, శ్రీనివాసపురం కాలనీ ప్రసిడె ంట్ గోపాల్‌రెడ్డి, రాజు మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రారెడ్డి, అనంతరాములు, సత్యనారాయణ, వాసుదేవ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గుప్తా, చంద్రశేఖర్,లక్ష్మయ్య, కొండల్‌రెడ్డి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 24న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో మాస్ నిరసన

- బీసీ రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు అందరం ఒక్కటై పోరాటం చేయాలి
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు
- మాస్ ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రవాలి
- మాస్ అధ్యక్షుడు కటకం నర్సింగరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మన ఆలోచన సాధన సమితి (మాస్) ఈ నెల 24న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ప్రకటించారు. బీసీలకు 42% రిజర్వేషన్ సాధన సమితిలి అనే వేదిక ద్వారా తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దతు కోసం మన ఆలోచన సాధన సమితి వ్యవస్థపాక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు గారిని మరియు రాష్ట్ర కమిటీ సభ్యులను మద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవులు మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలంగా రాష్ట్రంలో రిజర్వేషన్ ల గురించి జరుగుతున్న పోరాట పంథాను, రాజకీయ పార్టీల మోసపూరిత వైఖరిని వివరిస్తూ, బీసీ రిజర్వేషన్ల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రాష్ట్రంలోని అన్ని పార్టీలతో సమావేశ పరిచి అఖిలపక్ష తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడం ద్వారా 9 వ షెడ్యూల్ లో తెలంగాణ 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పించే విధంగా కృషి చేయకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. బీజేపీ పార్టీ తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బీసీ ల ఆకాంక్షలకు విరుద్ధంగా మేము బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటామని బహిరంగంగానే వ్యక్తం చేయడం ద్వారా తమ వక్ర బుద్ధి ని చాటుకుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ గోడమీది పిల్లి మాదిరి వ్యవహరిస్తూ పదేళ్ళు పాలించిన కేసీఆర్ ఫాం హౌస్ లో సేదతీరుతూ బీసీలను నయవంచన చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున మనం అందరం ఏకమై పార్టీలకతీతంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని, బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు నిరంతర పోరాటాలే పాలకుల మెడలు వంచుతాయని తెలపడం జరిగింది. మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు గారు మాట్లాడుతూలి చిరంజీవులు నిఖార్సైన పోరాట పటిమను, నిజాయితీని ప్రశంసిస్తూ వారు పార్టీలకతీతంగా తీసుకునే బీసీ రిజర్వేషన్ల సాధన పోరాటంలో కలిసి నడుస్తామని, ఈ నెల 24న తలపెట్టిన మహాధర్నా ను మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ పూర్తి స్థాయిలో భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ జి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, విద్యాసాగర్, కోరంగి దుర్గ రాణి, పంతంగి విట్టలయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, శ్రీగాది కృష్ణయ్,, ప్రచార కార్యదర్శి పెద్దపురా బ్రహ్మయ్య రజక, అధికార ప్రతినిధులు మాంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, శంకర్ ప్రజపతి, చామకూర రాజు, కేవీ గౌడ్, బీఎంపీ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్, దొర్తుల లక్షినారాయణ, అజయ్ కుమార్ యాదవ్, గోర శ్యామసుందర్, బీసీ మేధావులు విద్యావేత్తలు, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజన్ పరిధిలోని హనుమాన్ దేవాలయ నూతన ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది.నూతనంగా ఎన్నికైన సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.బోర్డు చైర్మనుగా నియమితులైన సత్యనారాయణ యాదవ్,సభ్యులు అశోక్ చారి,మనీష్ జైన్,కృష్ణ,శ్రీనివాస్ రావు,అనిత,శ్రీశైలం గౌడ్,శ్రీని వాస్,శోభా బాయి,దేవి బాయ్,హరిశంకర్ గౌడ్ లతో ఆలయ ఈఓ జయంతి,దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ శ్రీదేవి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమకు ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహాయసహకారాలతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.దేవాలయ పవిత్రతను కాపాడుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాలయ పురోహితులు, భక్తులు తదితరులున్నారు.

## శేరిలింగంపల్లి మాధవ హిల్స్‌లో నెలకొన్న

# సమస్యలకు శాశ్వత పరిష్కారం



**మొదటి పేజి తరువాయి :** ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్లపై ప్రవహిస్తుందని , డ్రైనేజి సమస్య తీవ్రమైందని, ఔట్ లెట్ సమస్యను పరిష్కరించి డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్డు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హొల్ నుండి మ్యాన్ హొల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. అవసరమున్న చోట మ్యాన్ హొల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: .రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరలించే బస్సులను సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్నాయని, ఇది విద్యార్థుల ప్రాణాలకు ముప్పు అని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ తనిఖీలు నిర్వహించి, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే స్కూల్ మేనేజ్‌మెంట్‌లను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే బస్సుల స్థితిగతులు తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు."విద్యార్థుల భద్రతకు సంబంధించిన విషయాల్లో ఎటువంటి రాజీ ఉండరాదు" అని మీసాల లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

# వెంకటగిరిలో నవీన్ యాదవ్ ప్రచారం

## అధిక సంఖ్యలో పాల్గొన్న యువత, మహిళలు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధీ నవీన్ యాదవ్ బుధవారం సాయింత్రం యూసుఫ్ గూడా డివిజన్ వేంకటగిరి లో ప్రచారం లో పాల్గొన్నారు. నవీన్ యాదవ్ కి మద్దతుగా మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సేవ చేసే నాయకుడు జూబ్లీహిల్స్ కి కావాలని, పదవితో పని లేకుండా నిత్యం నవీన్ యాదవ్ కుటుంభం సేవ చేస్తుందని, నవీన్ యాదవ్ గెలిస్తే మరింత సేవ చేస్తారని ప్రతి ఒక్కరు నవీన్ యాదవ్ కి మద్దతు ఇవ్వాలని మహిళలు పేర్కొన్నారు. అందరికి అందుబాటులో వుంటూ సేవ చేస్తా అవకాశం ఇవ్వాలని నవీన్ యాదవ్ విజ్ఞప్తి చేసారు.

# మల్కాజిగిరిలో ఘనంగా 'సదర్ ఉత్సవం'




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి చౌరస్తాలో మంగళవారం రాత్రి యాదవ సం ఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాన్ని ఆనందో త్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. మల్కాజిగిరి చౌరస్తా, మీర్జాలగూడ , యాదవ్ నగర్ లలో కోలాహలంగా సదర్ సమ్మేళనం నిర్వహించారు. వివిధ కాలనీలలో తమ ఇళ్ళ నుంచి యాదవ సోదరులు దున్నపోతు లను అందంగా ముస్తాబు చేసి వాటిని ఊరే గింపుగా సదర్ వేదిక వద్దకు తీసుకుని వచ్చా రు. వేదిక వద్ద దున్నలతో రకరకాలుగా విన్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు మండల రాధాకృష్ణ యాదవ్, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ నేత బక్క నాగరాజు, బీఆర్ ఎస్ నేత మండలి చిన్నా యాదవ్, జోగు శ్రీనివాస్, బహుజన కులాల చైతన్య వేదిక నాయకులు వగ్గు చంద్రశేఖర్ రావు, ప్రొఫెసర్ అయిల చంద్రయ్య, బహుజన నాయకులు పూలపల్లి సుందర్ యాదవ్, జీడి నవీన్ గౌడ్, జినికుంట్ల రమేష్ గౌడ్, అశోక్ యాదవ్, వినోద్ యాదవ్, బృందావన్ యాద వ్, వేమవరపు లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, శేఖ ర్ రెడ్డి, పేపర్ శ్రీనివాస్, సల్మోహన్, డేవిడ్, వేణు, గోపాలకృష్ణ యాదవ్, షఫీ, మంజుల తదితరులు పాల్గొన్నారు

## కార్తీక మాసం రుద్రాభిషేకం పూజలో గుర్రం పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్తీక మాసం మొదటి రోజు పర్వదిన సందర్భంగా సీతాఫలమండి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన రుద్రాభిషేకం లో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్.

## యువత కొమరం భీమ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: జల్, జంగల్, జమీన్ నినాదంతో గోండు ప్రజలలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపి, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొముం భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. వారి పోరాటం స్వాతంత్ర్యం కోసమే కాదు, వివక్షలు లేని సమాజం కోసం, పేదరికం, ఆకలి, వివక్షలు, అవినీతికి ఆస్కారం లేని నవ భారత నిర్మాణమే వారికి అందించే నిజమైన నివాళి అని రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. కొముం భీమ్ స్ఫూర్తితో యువతరం వివక్షలకు తావులేని వికసిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని రవి ప్రసాద్ గౌడ్ అన్నారు.

## మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ నారాయణ స్కూల్లో ఈనెల 17వ తేదీన నిర్వహించిన మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ లో వివిధ బ్రాంచిలో చెందిన విద్యార్థులు పాల్గొనగా, హయత్ నగర్ స్టూడెంట్స్ ప్రతిభ చాటినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, ఆర్ అండ్ డి లు శివరంజని, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్లు సుజన్ రాథోడ్, దివ్య, ప్రియాంక, సాఫ్ట్ స్కిల్స్ జాజిరెడ్డి, ప్రిన్సిపల్స్ లావణ్య రెడ్డి, మానస, ఏడీలు శ్రీనివాస్, మంజుల, బీపీ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యావేత్త కోమటిరెడ్డి మంజులరాణి మృతి తీరని లోటు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ విద్యావేత్త, జాతీయ పర్యావరణ మండలి సలహాదారులు, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ లయన్ డాక్టర్. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సతీమణి ప్రముఖ విద్యాసంస్థలు అయినా లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ మంజులరెడ్డి (58 ) హఠాత్ మరణం చెందారు. డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఇటీవల అమెరికాలో పర్యావరణ పరిరక్షణ సదస్సులో పాల్గొనడానికి వెళ్లారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న మంజుల రాణి నాలుగు రోజుల క్రితం కొద్దిపాటి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. అమెరికాలో గ్రీన్ మెంబర్ అవార్డు స్వీకరించడానికి వెళ్లిన డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో సోమవారం రాత్రి ఆయన హుటా హుటిన నగరానికి చేరుకున్నారు, చివరి చూపు దక్కించుకున్న డాక్టర్ గోపాల్ రెడ్డి చేతుల్లో మంజుల రాణి తుది శ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు అంగీకారంతో మంజుల రాణి నేత్రాలు నలుగురు వ్యక్తులకు మేలు జరిగేలా దానం చేయడం జరిగింది . మంజులరాణి మరణ వార్త అటు లోటస్ ల్యాప్స్ విద్యాసంస్థల సిబ్బందిని ఇటు విద్యారంగాన్ని విషాదంలోకి నెట్టింది. అనేకమంది నిరుపేద విద్యార్థులకు విద్యను ఉచితంగా అందించడంలో ఆమె ముందుండేవారు. మంజుల రాణి మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు మరియు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు,తెలంగాణ ఉన్నత మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, అమెరికా దేశానికి చెందిన అమీర్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త ఎస్. మధుసూదన్, సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్, ప్రొఫెసర్లు, వివిధ విద్య సంస్థల అధికారులు తోపాటు శ్రీమతి ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, జి వేణుగోపాల్, శ్రీ బి. సూర్య,వివిధ సాంస్కృతిక,యువజన, విద్యార్థి సంఘాల నాయకులు మంజులరాణి ఆత్మ శాంతించాలని భగవంతుని ప్రార్థించారు.

## ఏకాగ్రతకు యోగా, ధ్యానం అవశ్యం క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ ఉద్బోధ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మెరుగైన ఏకాగ్రత, అంతర్గత సామరస్యం కోసం విద్యార్థులు, అధ్యాపకుల దైనందిన జీవితంలో యోగా, ధ్యానాన్ని అనుసంధానించడం అవసరమని ఐఐటీ మద్రాసు పూర్వ విద్యార్థి, క్లాసికల్ హఠయోగా గురువు శ్రీకాంత్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్టూడెంట్ లైఫ్ సహకారంతో సాధన యోగా, ధ్యానం పరిచయ కార్యక్రమాన్ని బుధవారం రెండు సెషన్లుగా యోగా, ధ్యాన సంఘం నిర్వహించింది.

సద్గురు జగ్గీ వాసుదేవ్ మార్గదర్శక వీడియో సూచనల మద్దతుతో సద్గురు గురుకులం వద్ద శిక్షణ పొందిన శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12.00 నుంచి 1.00 గంట వరకు, సాయంత్రం 3.00 నుంచి 4.00 గంటల వరకు రెండు సెషన్లుగా జరిపారు. వ్యక్తిగత శ్రేయస్సు, వృత్తిపరమైన ప్రభావాన్ని పెంచడానికి యోగా, ధ్యానాన్ని శక్తివంతమైన అభ్యాసాలుగా పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. యోగా అనేది మనస్సు, శరీరం, శ్వాస ఏకం కావడానికి, అనుభవపూర్వంగా రావడానికి ఒక మార్గంగా శ్రీకాంత్ అభివర్ణించారు. యోగాలో సమతుల్యత మొదటి అడుగన్నారు. శ్వాస, మనస్సు మధ్య లోతైన సంబంధాన్ని ఎలుగెత్తి చాటారు. ముక్కు ద్వారా శ్వాసించడం ద్వారా శరీర శక్తి మార్గాలను శుద్ధిచేసి, ప్రశాంతపరిచే నాడీ శుద్ధి ప్రాణా యామాన్ని సదస్యులతో చేయించారు. సద్గురు రికార్డు చేసిన సూచనలను అనుసరించి ఏడు నిమిషాల పాటు ధ్యానాన్ని సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. వీరిలో చాలామంది ఇటువంటి అభ్యాస కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరు కావడానికి సుముఖత వ్యక్తపరిచారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఎస్. వెంకటేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవంతిలో ఓరియంటేషన్ డే !




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ విద్యాసంస్థ అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఉస్మానియా యూనివర్సిటీ ( జెఎన్‌టియు) అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో,బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'విద్యారంభ – ఓరియంటేషన్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి (సెక్రటరీ) ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ హాజరు అయ్యారు విశిష్ట అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ కామర్స్ %డ% బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు గౌరవ అతిథులుగా జెఎన్‌టియు హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ సింధు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. వెంకట్ దాస్ విచ్చేసారు. ప్రత్యేక అతిథి గా హెచ్ఎంఏ ప్రెసిడెంట్ అల్వాల దేవేందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా బ్రహ్మ కుమారీస్ నుండి సిస్టర్ డా. శ్రీలత పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు .కొత్తగా చేరిన విద్యార్థులకు కళాశాల విద్యా ప్రణాళిక, నియమ నిబంధనలు మరియు భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఈ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ ఛైర్మన్, మాజీ మంత్రి శ్రీ ఎం. శ్రీనివాస రావు జనరల్ సెక్రటరీ డా. ఎం. ప్రియాంక , %ఎ=% డైరెక్టర్ డా. వై. జయప్రద, ప్రొ. ఎస్. అప్పారావు, డా. పి.హెచ్.వి శేష తల్ప సాయి, డా. అజ్మల్ హుస్సేన్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా టిటిఏ సేవా డేస్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : సేవా దృక్పథంతో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టి టి ఏ) పదవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "టి టి ఏ సేవా డేస్" డిసెంబర్ 8 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ త్రైమాసిక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ (బి ఓ డి) తెలిపారు. అమెరికాలోని నార్త్ కరోలిన రాష్ట్రం చార్లెట్లు జరిగిన ప్రత్యేక సమావేశంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, కో చైర్మన్ డాక్టర్ మోహన్ రెడ్డి, సభ్యులు భరత్ రెడ్డి మాదాది, శ్రీను అనూగు, అధ్యక్షులు నవీన్ రెడ్డి పెద్ది, పోస్ట్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి బోర్డు సభ్యుల సారధ్యంలో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా టిటిఏ మెగా కన్వెన్షన్ 2026 కి ప్రవీణ్ చింతను కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక కన్వెన్షన్ 2026 లో జులై 17 నుండి 19 వరకు జరపాలని తీర్మానించారు. రికార్డ్ స్థాయిలో ఫండ్ రైజింగ్ సంస్థ చరిత్రలో తొలిసారి జరిగిన విశేషంగా టిటిఏ ప్రతినిధులు తెలిపారు. సేవా డేస్ పేరిట సేవా దృక్పథం సాంస్కృతిక ఐక్యత సమాజ అనుబంధానికి నిదర్శనంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ త్రైమాసికంలో అత్యుత్తమంగా పనిచేసిన రీజినల్ వైస్ ప్రెసిడెంట్ దిలీప్ ప్రదీప్ రాజు రెడ్డిలను బోర్డు ఘనంగా సత్కరించింది అలాగే స్టాండింగ్ కమిటీ సభ్యులను కూడా ప్రశంసించింది. ఈ సమావేశం విజయవంతంగా కావడానికి కృషిచేసిన సభ్యులందరికీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT:ATKUSHIAGUDA**

O S. No. 828 OF 2025

Between: -
Allam Lavanya andothers
... PLAINTIFFS
AND
(1) The Tahsildar
Kapra Mandal, Medchal-Malkajgiri
(2) All Concerned
... DEFENDANTS

Take notice that the Plaintiffs had instituted the above suit against the Defendants and the Hon'ble Court was pleased to order publication for the Respondent No.2 i.e. All Concerned to declare them i.e., (1) Allam Lavanya, (2)Vellapu Madhuvani, (3) Allam Eeshwar Yadav, (4) Allam Rakesh Yadav. (5) Allam Upender Kumar,as the Legal Heirs of Late Allam Krishna Yadav. Hence, if anyone has any objections are requested to appear before the Hon'ble Court at 10:30 a.m. on 19.11.2025 either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated in your absence as per law.
Hence, this notice

(BY ORDER OF THE COURT)
**P V V Bhargavi**
Advocate
31-4-71/2e. 1st Floor, Opp: Bank of Maharashtra, Street No. 8, Habsiguda, Hyderabad-500007, Cell: 9912942960

# 24న ధర్నా చౌక్‌లో బీసీల మహాధర్నా

- 9వ షెడ్యూల్ మాత్రమే శరణం
- అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలి
- కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలపై మా యుద్ధం
- జీవోలు, చట్టాలతో రిజర్వేషన్లు అమలు కావు
- త్వరలో కామారెడ్డి నుంచి రథయాత్ర
- నల్ల చొక్కాలతో ధర్నా చౌక్ కు తరలి రావాలి
- కంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వైఖరిని ఖండిస్తున్నాం
- 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసగించవద్దని, 42 శాతం రిజర్వేషన్లకు 9 షెడ్యూలు మాత్రమే రక్షణ కవచంగా నిలుస్తుందని ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి పార్లమెంటులో చర్చ జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూనుకోవాలని 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశం సాధన సమితి నేత ఐలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్, హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్, ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ లు పాల్గొని మాట్లాడారు. జీవోలు, చట్టాలతో రిజర్వేషన్లు అమలు కావని అన్నారు. తమిళనాడు తరహాలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలని కోరారు. కాలేశ్వరం పైన అఖిలపక్ష సమావేశం సాధ్యమైనప్పుడు రిజర్వేషన్ల పైన ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ ప్రభుత్వం పిలుపు ఇవ్వాలని అన్నారు. స్థానిక సంస్థలనే కాకుండా విద్యా, ఉద్యోగాల్లో సైతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారని విమర్శించారు. రాష్ట్రపతి ఆమోదం వరకు బిల్లుకు విలువలేదని తెలిపారు. త్వరలో కామారెడ్డి నుంచి రథయాత్ర చేపడతామని అన్నారు. గాంధీ స్వాతంత్ర ఉద్యమంలా తమ పోరాటాలు సాగుతాయని అన్నారు. 18న జరిగిన బందులో బిజెపి పాల్గొనడం హాస్యాస్పదం అన్నారు. 24న జరిగే ధర్నాలో బీసీల శత్రువు ఎవరో చూపెడతామని వెల్లడించారు. నల్ల చొక్కాలతో ధర్నాకు తరలిరావాలని కోరారు. రేవంత్, కెసిఆర్, బిజెపిలపైనే మా యుద్ధం ఉంటుందని ప్రకటించారు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర బీసీ రిజర్వేషన్లను దేశంతో ముడి పెట్టడం ఆయనకు సరితూగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, విజయభాస్కర్, బైరి శేఖర్ ,దుర్గయ్య గౌడ్, నాగేశ్వర్ గౌడ్ ,రామ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట రాజధాని స్కూల్లో చిల్డ్రన్స్ వరల్డ్ సెలబ్రేషన్స్

**ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు చిల్డ్రన్స్ వరల్డ్ వేడుకలు**

**పాల్గొనేవారు ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు నమోదు చేయించుకోవాలి**

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: బాలల దినోత్సవ వేడుకలు చిల్డ్రన్స్ వరల్డ్ ఉన్నతమైన, ఉదాత్తమయిన ఆశయాలతో, పిల్లల భావి ఉన్నతికోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న సంస్థ చిల్డ్రన్స్ వరల్డ్. బాల బాలికల కోసం, వారిని రచనా వ్యాసంగం వైపుకు, పుస్తక పఠనం వైపుకు మళ్ళించి జర్నలిజం పై మక్కువ కల్పించాలని వారు రచించిన వ్యాసాలు, కథానికలు, కార్టూనులు, గేయాలు వారి ఫోటోలతో ప్రచురించి వారిని ప్రోత్సహిస్తున్న సంస్థ చిల్డ్రన్స్ వరల్డ్.నవంబర్ 14చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం నవంబర్ 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిజాంపేటలో ఉన్న రాజధాని స్కూల్ లో జంటనగరాలలో ఉన్న పాఠశాలల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తుంది.. ఇతివృత్తం తెలంగాణా సంస్కృతి ప్రతిబింబించే ప్రదర్శనలు. జంటనగరాలలోని పాఠశాలలు ఇందులో పాల్గొన వచ్చును. పాల్గొని ప్రదర్శనలను ఇచ్చిన ప్రతి పాఠశాలకు ప్రదర్శనాజ్ఞాపిక, ఉత్తమ ప్రదర్శనలకు జ్ఞాపికలు, ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు బహూ కరించబడుతాయి. అంతేగాక చిల్డ్రన్స్ వరల్డ్ మ్యాగజైన్ ఒక ప్రత్యేక సంచికను విడుదల చేస్తుంది. అందులో బాల బాలికలుతెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో వ్రాసిన స్వీయ రచనలు ఉంటాయి. మిగిలిన వివరాలు :బాల బాలికలు వ్రాసిన కథలు, గేయాలు, పాటలు మాకు చేరవలసిన తేదీ:25-10-2025 ప్రదర్శలో పాల్గొనే పాఠశాలలు తమ ఎంట్రని 27-10-25లోగా తెలుపవలెను చీఫ్ ఎడిటర్ చిల్డ్రన్స్ వరల్డ్ మ్యాగజైన్, ఇంటి నెంబర్ 5-1-64/6, సంగీత్ నగర్ ప్రభుత్వ కళాశాల ఎదురుగా కూకట్ పల్లి, హైదరాబాద్ 72,మొబైల్ నెంబర్ :7995885713 సంప్రదించాలని కోరారు.

## ఆర్.ఎమ్.ఐ.టి తెలంగాణ వ్యూహాత్మక ఒప్పందం: జీవ విజ్ఞాన విద్యా, పరిశోధనలో కొత్త దశ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జీవ విజ్ఞాన రంగంలో గ్లోబల్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం, ఆస్ట్రేలియాలోని ఆర్.ఎమ్.ఐ.టి విశ్వవిద్యాలయం మధ్య వ్యూహాత్మక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఇరు సంస్థలు ఉద్దేశపత్రం పై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆలోచనల్లో పెట్టుబడి పెట్టే దిశగా ఈ భాగస్వామ్యం ముందడుగు వేస్తోంది. బయోటెక్నాలజీ రంగంలో నైపుణ్యం గల యువతను తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని అన్నారు.ఆర్.ఎమ్.ఐ.టి డిప్యూటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కాథరిన్ ఇట్సియోపోలస్ మాట్లాడుతూ "తెలంగాణతో కలిసి తదుపరి తరానికి చెందిన పరిశోధకులు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దడం మాకు గర్వకారణం. సంయుక్త పరిశోధనతో ప్రభావవంతమైన మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని చెప్పారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈఓ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ "ఈ ఒప్పందం రేపటి జీనోమ్ వ్యాలీకి పునాది వేస్తుంది. ఆర్.ఎమ్.ఐ.టి అందించే ప్రామాణిక విద్యను హైదరాబాద్‌లోని బయోటెక్ వేదికలతో మిళితం చేయడం ద్వారా పరిశోధన సామర్థ్యం మరింత పెరుగుతుంది" అని పేర్కొన్నారు.

# అమరవీరుల త్యాగం స్ఫూర్తిదాయకం

## బాలానగర్ పోలీస్ ఓపెన్‌హౌస్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన 'ఓపెన్‌హౌస్' కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోలీసుల విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలను పరిశీలించడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన పొందారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు ఉపయోగించే ఆయుధాలు, పరికరాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ (ఐపీఎస్), ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇటీవల నిజామాబాద్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా డీసీపీ సురేష్ కుమార్ స్వయంగా విద్యార్థులకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆయుధాలను పరిశీలించడంతో పాటు, వాటిని ఏ విధంగా, ఏ సందర్భంలో పోలీసులు వినియోగిస్తారో వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆయుధాల గురించి తెలుసుకుని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలీసుల విధి నిర్వహణలో కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకుని వారి నుంచి స్ఫూర్తిని పొందాలని డీసీపీ సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సమాజ భద్రత, దేశ రక్షణకు అమరులైన పోలీసుల త్యాగాలను వారోత్సవాల్లో భాగంగా స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, బ్రైట్ కాన్సెప్ట్, హెచ్ఏఎల్ సెకండరీ, నావజ్యోతి, సదశివా, శ్రీ సాయి విద్యానికేతన్, విజన్ మోడల్ హై స్కూల్, సెయింట్ ఇజాక్ అడ్వంట్ స్కూల్ విద్యార్థులు సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, ఆయుధ పరికరములు, కమ్యూనికేషన్ పరికరములు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, ఐటీ సెల్, క్లూస్ టీం, ట్రాఫిక్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి లంకలా దీపక్ రెడ్డి గెలుపు కోసం మల్కాజిగిరి నాయకుల ప్రచారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకలా దీపక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలి పించాలని మల్కాజిగిరికి చెందిన బీజేపీ నాయకులు కోరారు. గురువారం బోరబండ డివిజన్ లో లంకలా దీపక్ రెడ్డికి మద్దతుగా బీజేపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్య క్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, ఉప కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, సీనియర్ నాయకులు నవీన్ తదితరులు ఇంటి ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించి ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గ్రేటర్ ప్రజలకు ఒనగూరిందేమి లేదని విమర్శించా రు. హైడ్రా పేరిట పేదలను భయభ్రాంతులకు గురి చేశారని, బాధితులకు బీజేపీ అండగా నిలిచిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభు త్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకుం దన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఈసారి మార్పును కోరుతున్నారని తెలిపా రు. ఈ దఫా కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకలా దీపక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, కాంగ్రెస్, మజ్లీస్ అంతరంగిక పొత్తు ఎత్తుగడను జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు తిప్పికొట్టాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు

## నవీన్ యాదవ్ కి మద్దతుగా జూబ్లీహిల్స్‌లో విజయ రెడ్డి ప్రచారాం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని మధురానగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఖైరతాబాద్ నియోజకవర్గము కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి.విజయ రెడ్డి. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, టి జి ఎస్ డబ్ల్యూ సి చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, గడ్డం సోమ, వేణు, హనుమంతరావు, లక్ష్మణ్ సురేఖ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.



# గోపాల్ రావు నగర్ యుఎల్సి ప్లాట్స్ యజమానులకు న్యాయం చేయండి



## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావుకు విజ్ఞప్తి

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గోపాల్ నగర్ యుఎల్సీ ప్లాట్స్ యజమానులకు న్యాయం చేయాలని మేము కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను కలిసి వినతి సమర్పించారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కలిసిన సందర్భంగా మా ఇళ్లను మేమే కట్టుకొనే విధంగా ప్రభుత్వంతో మాటలాడి మీ అందరికీ సహకరిస్తాను అని ఎవరి బెదిరింపులకు లొంగకుండా తక్కువ పర్సంటేజీకి మీ ప్లాట్స్ ను అగ్రిమెంట్ చేసుకుని మోసపోకుండా మీ ఇళ్లను మీరే కట్టుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. మాకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

యు ఎల్ సి ప్లాట్ యజమానులు అయిన మేము ఈ క్రింది విషయాలను వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యేకి తెలియచేసారు. తాము అనగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ గోపాల్ నగర్ కాలనీ వాసులము. గోపాల్ నగర్ కాలనీ పరిధిలో సుమారు పది ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యు ఎల్ సీ) కింద డిక్లేర్ చేసి అందులోని ప్లాట్లను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ నిర్మాణాలను అడ్డుకుంది. దీంతో దాదాపు ఇరవై ఏళ్లుగా కోర్ట్ కేసుల తరువాత గౌరవ హై కోర్టు వారు ప్రభుత్వ యు ఎల్ సి నోటిఫికేషన్ ఉత్తర్వులను రద్దు చేసి ప్లాట్ యజమానులకు అనుకూలంగా ఉత్తర్వులను జారీచేసింది. అయితే ఇంకా ప్రభుత్వ పరంగా మాకు ఎలాంటి అనుమతులు రాలేదు. కనీసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ను కూడా పునరుద్ధరించలేదు. అయితే ఇదే అదనుగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరియు పొలిటికల్ లీడర్లు, కొంతమంది దళారులు మా ప్లాట్ల యజమానులను ప్రలోభ పెడుతూ గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ పేరుతో యు ఎల్ సి సంబంధిత సమస్యలను తామే పరిష్కరిస్తామని తమకు డెవలప్మెంట్ అగ్రిమెంట్లు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి ఇప్పటికే కొందరి వద్ద అగ్రిమెంట్లు కూడా చేసుకున్నారు. తక్కువ పర్సంటేజ్ ఇస్తూ ప్రభుత్వ పరంగా చాలా సమస్యలు ఉన్నాయి అవన్నీ మేమే చూసుకుంటాము అంటూ నమ్మిస్తూ అగ్రిమెంట్లను చేసుకుంటున్నారు. దాదాపు ఇరవై ఏళ్ల సుధీర్ఘ పోరాటం తరువాత మళ్లీ మా ఇళ్ల స్థలాలను వేరే వ్యక్తులకు అప్పగించడం ఇష్టం లేక మా స్థలంలో మేమే ఇళ్లను నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ఉన్న మేమందరం మీ సహకారాన్ని కోరుకుంటున్నాం. మా ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వ పరంగా సమస్యలు లేకుండా చూసి మాకు ఇంటి నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ల పరంగా సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ప్లాట్ ఓనర్స్ మురళి ,వెంకటరెడ్డి, రవి వర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేశ్, గోపాల్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుపర్ణభారతి లో స్వామి పూజలు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సువర్ణ భారతీ గో శాల కు శృంగేరి పీఠాధిపతి జగద్గురువు శంకరాచార్య శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి వారు విచ్చేశారు. తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ గారి నేతృత్వం లో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రముఖ సామాజిక వేత్త శ్రీ తేలుకుంట్ల రమేష్ గుప్తా, శ్రీ ప్లాంజరీ , బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, ప్రవచన కర్తలు గంగాధర శాస్త్రి , డాక్టర్ అనంత లక్ష్మీ గారు, శ్రీ నందూరి శ్రీనివాస్ , ఇతరులు విచ్చేశారు. శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి వారు గోపూజ చేసిన అనంతరం అనుగ్రహ భాషణం ఇస్తూ ప్రపంచం లో అందరూ గో సంరక్షణ చేయాలని అన్నారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజు చేస్తాము, ఆయన ఫోటో నే మన భారత కరెన్సీ మీద ముద్రించి ఉంటుంది అనే విషయం అందరికీ తెలుసు. ఆయన గో హత్య పాపం అన్న నినాదం కూడా అందరికీ తెలుసు , కానీ వాటిని మనం తగిన సం రక్షణ చేయడం లేదు, కాబట్టే అవి కబేళాలకు వెళుతున్నాయి. ఇలాంటి వి ఆపాలంటే మనం అందరం గో సం రక్షణ చేయాలని శ్రీ శ్రీ విధు శేఖర భారతీ స్వామి సూచన ఇచ్చారు. స్వామి వారు మాట్లాడుతూ శ్రీ బంగారయ్య శర్మ గారు చేస్తున్న ఈ కార్యక్రమాలకు అందరూ చేయూత ఇవ్వాలని, ఆయన ఇంకా ఇలాంటివి చేయాలని పేర్కొన్నారు.

# సిజెఐపై దాడి కుల ద్వేషానికి నిదర్శనం

- నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ నిరసన మహాయాత్ర
- జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఇందిరాపార్క్ వరకు
- దాడి జరిగి 15 రోజులు అయినా కేసు నమోదు కాలేదు
- జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించాలి
- దళితుడు సిజెఐ కావడం కొన్ని వర్గాలకు నచ్చడం లేదు
- ముఖ్యమంత్రి నిరసనకు సహకరించాలి
- డిజిపి, పోలీస్ కమిషనర్ లు శాంతియుత ర్యాలీకి సహకరించాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సీజేఐ గవాయిపై దాడి కులద్వేషానికి నిదర్శనంగా భావిస్తున్నామని, సీజేఐ దళితుడు కావడం కొన్ని వర్గాలకు ఇష్టం లేదని, ఆయనపై కోర్టులో చెప్పుతో దాడి చేసిన వ్యక్తి పై 15 రోజులు గడిచిన, కేసు నమోదు చేయకపోవడం దళితులైన తమ ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆవేదన చెందారు. దీనిని ఖండిస్తూ వచ్చే నవంబర్ 1న హైదరాబాద్ నగరంలో దళితుల ఆత్మగౌరవ నిరసన మహాయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ యాత్ర బషీర్బాగ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి బయలుదేరి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందుగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వరకు సాగుతుందని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులతో కలిసి బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో మందకృష్ణ మాదిగ మాట్లాడారు. దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ ప్రాక్టీసును బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిషేధించింది. సుప్రీంకోర్టు అటార్నీ జనరల్ కేసు నమోదు చేయాలని ఆదేశించిన ఇంతవరకు నమోదు కాలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం గవాయి మహారాష్ట్ర వెళితే అక్కడి చీఫ్ సెక్రటరీ, పోలీస్ కమిషనర్ లు సైతం కనీసం పలకరించలేదని అన్నారు. దేశం మొదటి సీజేఐ బాలకృష్ణ కూడా ఆనాడు పలు అవమానాలు ఎదుర్కొన్నాడని అన్నారు. గవాయి సిజేఐ అయిన వెంటనే ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశాడు, ఆయన ప్రమాణ స్వీకార సమయంలో అందరినీ జై భీమ్ అంటూ పలకరించారని అన్నారు. దీన్ని మనసులో పెట్టుకున్న కొన్ని వర్గాలు ఆయనపై చెప్పుతో దాడి చేశాయని వెల్లడించారు. ఇది కులద్వేషానికి నిదర్శనంగా చెప్పారు. ఇటీవల జార?ండ్లో జడ్జికి, లాయర్ కు మధ్య వాగ్వాదం జరిగితే సుమోటోగా కేసు నమోదు చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. మా అస్తిత్వాన్ని ఎవరు ప్రమాదంలో నెట్టిన వారి వెనక ఎవరున్నా, ఏ వ్యవస్థలు ఉన్న మేము లెక్క చేయమని అన్నారు. దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా భారీ స్థాయిలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఆర్పిఎస్ జాతీయ, రాష్ట్ర నేతలు, వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన నాయకులు మహిళలు పాల్గొన్నారు

## వనభోజనానికి హాజరు కావాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కార్తీక మాసం నాలుగువా వార్షికోత్సవ వనభోజన మహెూత్సవానికి హాజరు కావాలని మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నేత కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి కోరారు. అగ్నికుల క్షేత్రీయ సంక్షేమ సంఘం సభ్యులతో కల్సి గురువారం ఆయన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 26 వ తేది యాప్రాల్‌లో నిర్వహించ బోయే వనభోజన మహెూత్సవానికి తప్ప కుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఈనెల 25 26 తేదీలలో నగరంలో జపాన్ ఫెస్టివల్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇండో జపాన్ బంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఇరు దేశాలు సంస్కృతి సాంప్రదాయాలను పంచుకునేందుకు ఈనెల 25, 26 తేదీలలో నగరంలో జపాన్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జపనీస్ అసోసియేషన్ చైర్మన్ హెచ్. ఫురూట తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ ఆర్ జె హెచ్ సహకారంతో నిర్వహిస్తున్న ఫెస్టివల్ కు సంబంధించిన బ్రోచర్ ను డాక్టర్ నాగనాథ్, రామభద్ర లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30వ వార్షికోత్సవ వేడుకలను మాదాపూర్ లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్స్ లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన స్టాల్స్ ను ఇందులో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జపాన్ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు, సాంకేతికత ఆర్థిక నైపుణ్యాలను ఇక్కడి ప్రజలతో పంచుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని అన్నారు. జపాన్ ప్రజలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల ప్రత్యేక ఆదరణ చూపిస్తారని చెప్పారు. ఇరుదేశాల ప్రజల మధ్య మరింత సఖ్యతను పెంచి సమిష్టి అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# అభివృద్ధి పనులపై కార్పొరేటర్ శ్రవణ్ సమీక్ష



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులపై బుధవారం సర్కిల్ కార్యాలయంలో కార్పొ రేటర్ శ్రవణ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సఫిల్ గూడ చెరువులో గుర్రపుడెక్క తీసి వేత, సుందరీకరణ పనులపై చర్చించారు. రాంకీ వారు గుర్రపుడెక్క తొలగించేందుకు వాహ నాలను పంపట్లేదని అధికారులు చెప్పారు. రాంకీ అధికారి గోవర్ధన్ తో మాట్లాడి వాహ నాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయా లన్నారు. వర్షాల వల్ల దెబ్బ తిన్న రోడ్లకు మర మ్మత్తులు చేపట్టాలని, విష్ణుపురి ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డును పూర్తి చేయాలని కోరారు. వినాయ క్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా చేప ట్టిన పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సర్దార్ పటేల్ నగర్ లో వరద నీటి సమస్యను అరికట్టేందుకు శాంక్షన్ అయిన ఐరన్ గిడ్డంగ్ పనులకు వెంటనే టెండర్ పిలవాలని సూచించారు. సఫిల్ గూడ రైల్వే గేటు వద్ద మిగిలిన సిసి రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరారు. జిహె చ్ఎంసి స్థాయిలో కొనసాగుతున్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి అయ్యే లోపు పెండింగ్ పనులు ముగించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ-ఏ) జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలకు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు డా. దివ్య




సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షుడు శ్రీ రామ్‌దాస్ అథవాలే గారు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆర్‌పిఐ (ఏ) కన్వీనర్ శ్రీ పెరమ్ శివ నాగేశ్వరరావు గారు మరియు హ్యద్యస్ మీడియా సీఈఓ.మాదిరెడ్డి జగన్నాథం,రిషీంద్ర కుమార్, ఇతర ప్రముఖ పార్టీ నాయకుల, సమక్షం లో ప్రముఖ సామాజిక సేవకురాలు డా. దివ్య నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా శ్రీ రామ్‌దాస్ అథవాలే గారు డా. దివ్య చందన గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఆమె ఘన విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, ఆమె సామాజిక సేవకు అంకితభావం మరియు ప్రజా సంక్షేమానికి కట్టుబాటు, రిపబ్లికన్ పార్టీ సిద్ధాంతాల అసలైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని అయన అన్నారు.తదనంతరం డా. దివ్య చందన గారు, మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి జూబ్లీహిల్స్ ప్రజలను ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని ఇచ్చినందుకు అథవాలే జీ మరియు శివ నాగేశ్వరరావు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని నిశ్చయాన్ని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, హ్యద్యస్ మీడియా సీఈఓ.మాదిరెడ్డి జగన్నాథం,రిషీంద్ర కుమార్, మరియు అనేక మంది అభిమానులు హాజరై డా. దివ్య చందన గారిని అభినందించారు, మరియు రాబోయే ఉపఎన్నికల్లో ఆర్‌పిఐ (ఏ) ఘన విజయం సాధించేందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# 30వ కాన్వొకేషన్ స్నాతక్ 2025

## 2023-25 బ్యాచ్ నుంచి 214 మంది పట్టభద్రులకు పట్టా అందచేసిన రామకృష్ణ సాతలూరి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : శివ శివాని డిగ్రీ కళాశాల 2022%-%2025 బ్యాచ్ కాన్వొకేషన్ స్నాతక్ 2025ను నేడు కళాశాల ప్రాంగణ సమీపంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చైర్మన్ టీ జీ సీతారాం (వర్చువల్ గా పాల్గొన్నారు), అతిథిగా శక్తి ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ సిఈఓ,రామకృష్ణ సాతలూరి తో పాటు కాలేజ్ వైస్ ప్రెసిడెంట్ డా. శైలేష్ సంపతి, ప్రెసిడెంట్ ఎస్ ఆర్తి సంపతి తో పాటు పాల్గొన్నారు, 214 మంది విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకొని పట్టా అందుకున్నారు. టెక్నాలజీ రోజురోజుకూ పెరుగుతోందని, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యార్థులు ఫీల్డ్ స్టడీ చేపట్టడం ద్వారా జాబ్ మార్కెట్ కు కావాల్సిన స్కిల్స్ పొందేందుకు ఆస్కారం ఉంటుందని శక్తి ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ సిఈఓ,రామకృష్ణ సాతలూరి అన్నారు. విద్యార్థులు నిరంతరం అభ్యసించడం వల్ల స్కిల్స్ మరింత మెరుగవుతాయని వివరించారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని నేటి యువతకు సాంకేతిక విజ్ఞాన పరిజ్ఞానమే నిజమైన కరెన్సీ అని మంచి ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి కష్టపడాలి అని శివ శివాని వైస్ ప్రెసిడెంట్ డా. శైలేష్ సంపతి వివరించారు. నేటి పరిశ్రమలకు తగిన విధంగా విద్యార్థులకు నైపుణ్యత విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూడా పేర్కొన్నారు. శివ శివాని డైరెక్టర్ అంబుజ్ గుప్తా మాట్లాడుతూ జాతీయ విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల్లోనూ, విద్యా విధానంలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలా ఉండగా శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ 60 సంవత్సరాలకు పైగా వివిధ స్థాయిల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. ఇప్పటి వరకు 5000కు పైగా పూర్వ విద్యార్థులు ఉన్నారని, ఇందులో ఎంతోమంది వివిధ రంగాల్లో నిపుణత సాధించారు. విద్య అంటే కేవలం డిగ్రీల మాత్రమే అందుకోవడం కాదని సమాజం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా 214 మంది విద్యార్థులకు పట్టా అందజేశారు వారిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ తో పాటు ప్రోత్సకాలను అందించారు. విద్యార్థులు మరింతగా కష్టపడి చదివి మంచి భవిష్యత్తులో స్థిరపడాలని మేనేజ్మెంట్ ఆకాంక్షించారు. కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు, విస్తృతంగా హాజరయ్యారు. స్నాతక్ 2025 హృదయపూర్వక ధన్యవాదములతో మరియు పట్టభద్రుల విలువలు, దృష్టిని పాటించే ప్రతిజ్ఞతో ముగిసింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో క్రైస్తవులను విస్మరించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి




సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైనందుకు,క్రైస్తవ సంక్షేమాన్ని విస్మరించి, హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో క్రైస్తవులు బుద్ధి చెప్పాలని,స్వతంత్ర అభ్యర్థిని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా బలపరిచిన శ్రీమతి వి ఎస్ స్టెల్లా బీసీసీ ని గెలిపించాలని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కోరింది. ఈ సందర్భంగా ఫ్రంట్ ప్రతినిధి జెరుషలేము మత్తయ్య మాట్లాడుతూ గత ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన క్రిస్టియన్ మైనార్టీ డిక్లరేషన్ ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో పాస్టర్లకు జీతాలు ,క్రైస్తవుల రక్షణకు ప్రత్యేక చట్టం. క్రైస్తవులకు నామినేటెడ్ పదవుల్లో భాగస్వామ్యం వంటి ఏ ఒక్క హామీని రెండున్నర ఏళ్ళు గడిచినప్పటికీ తన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.కేటాయించిన మేరకు క్రిస్టియన్ కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయకుండా, కేవలం 80 లక్షలు ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు మాత్రమే చెల్లిస్తూ మొత్తం మైనారిటీ బడ్జెట్ ముస్లింలకు ఖర్చు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ , దళిత క్రైస్తవ సమాజానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు, అందుకే ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్లు కుల మతాలకు అతీతంగా అందరూ క్రైస్తవులు, క్రైస్తవేతరులు మా క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిశ్రీమతి వి ఎస్ స్టెల్లా బీసీసీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని జెరుషలేము మత్తయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ జెరుషలేము మత్తయ్య, ఓయూ క్రిస్టియన్ చైర్మన్ జేఏసీ గడ్డం అశోక్, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ ఓబులేష్,అన్వేషి టీవీ కోఆర్డినేటర్ మేడమ్ గ్రేస్ తదితరులు పాల్గొన్నారు .తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైనందుకు,క్రైస్తవ సంక్షేమాన్ని విస్మరించి, హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో క్రైస్తవులు బుద్ధి చెప్పాలని,స్వతంత్ర అభ్యర్థిని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా బలపరిచిన శ్రీమతి వి ఎస్ స్టెల్లా బీసీసీ ని గెలిపించాలని క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా కోరింది. ఈ సందర్భంగా ఫ్రంట్ ప్రతినిధి జెరుషలేము మత్తయ్య మాట్లాడుతూ గత ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన క్రిస్టియన్ మైనార్టీ డిక్లరేషన్ ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో పాస్టర్లకు జీతాలు ,క్రైస్తవుల రక్షణకు ప్రత్యేక చట్టం. క్రైస్తవులకు నామినేటెడ్ పదవుల్లో భాగస్వామ్యం వంటి ఏ ఒక్క హామీని రెండున్నర ఏళ్ళు గడిచినప్పటికీ తన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.కేటాయించిన మేరకు క్రిస్టియన్ కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయకుండా, కేవలం 80 లక్షలు ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలు మాత్రమే చెల్లిస్తూ మొత్తం మైనారిటీ బడ్జెట్ ముస్లింలకు ఖర్చు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవ , దళిత క్రైస్తవ సమాజానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు, అందుకే ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఓటర్లు కుల మతాలకు అతీతంగా అందరూ క్రైస్తవులు, క్రైస్తవేతరులు మా క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిశ్రీమతి వి ఎస్ స్టెల్లా బీసీసీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని జెరుషలేము మత్తయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ జెరుషలేము మత్తయ్య, ఓయూ క్రిస్టియన్ చైర్మన్ జేఏసీ గడ్డం అశోక్, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ ఓబులేష్,అన్వేషి టీవీ కోఆర్డినేటర్ మేడమ్ గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

# 27 , 28 తేదీల్లో చట్ మహా పర్వం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 27 ,28 తేదీల్లో చట్ మహా పర్వాన్ని నిర్వహిస్తున్నామని జన్ సేవా సంగ్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్పి సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాదులోని 29 ఘాట్లలో సూర్యభగవానున్ని పూజిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది కూడా లక్షలాదిమంది నదులు, చెరువులు, సరస్సులలో ఈ పండుగను జరపనున్నట్లు వెల్లడించారు. జెన్ సేవా సంఘం ఆధ్వర్యంలో నక్లెస్ రోడ్డులో 27న మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు, 28న ఉదయం 4 గంటల నుండి 7 గంటల వరకు తాము నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పూజను దేశమంతట ఎంతో భక్తితో జరుపుతున్నట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాజీవ్ రంజన్ చౌబే, ట్రెజరర్ వినీత్ కుమార్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ గోవిందు తివారి ,జాయింట్ సెక్రటరీ హరేందర్ చౌబే తదితరులు పాల్గొన్నారు

# హబ్సిగూడలో ఆకట్టుకున్న పౌరాణిక పద్య నాటకం

## కళాకారులను సత్కరించిన అసోసియేషన్ సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ చోడేశ్వరి నాట్య మండలి వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ, సమస్థ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో పౌరాణిక పద్య నాటకోత్సవాలు నిర్వహించారు. నాగార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో హబ్సిగూడలో కురుక్షేత్రం నాటకం నుండి మయసభ శయన దృశ్యం నాటకాన్ని ఆగష్టు 28, 2025 వ తేదీన ప్రద ర్శించారు. ప్రదర్శనలో దుర్యోధనుడుగా సాల్వాచారి, అర్జునుడుగా బి.నారాయణస్వామి, శ్రీ కృష్ణుడుగా మల్లాది వెంకటరమణలు నటించి ప్రేక్షకులను మెప్పించారు. నాటకానికి సంగీతం పి. మంగపతిరావు, మేకప్ బి. పరమేశ్వర్‌లు అందించగా, కళాకారులను కమిటి పెద్దలు పీసపాటి వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు.

# ఆలరించిన శ్రీ కృష్ణ సోలో పద్యాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ చోడేశ్వరి నాట్య కళా మండలి వార్షికోత్సవం, వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ టెంపుల్ స్టేషన్ రోడ్ సికిందరాబాద్‌లో పాండవోద్యగము నాటకం నుండి మయసభ శయన దృశ్యం శ్రీ కృష్ణ సోలో పద్యాల ప్రదర్శన జరిగింది. తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో సెప్టెంబర్ 4వ తేదీ 2025న జరిగిన ఈ ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా సర్వేశ్వర్‌రావు, దుర్యోదనుడుగా రామారావు, అర్జునుడుగా నారాయణ స్వామిలు నటించి మెప్పించారు. మేకప్ మెన్‌గా సురభి కళఖ్యూణ్, ఎన్.భాస్కర్‌రావు సంగీతం అందించారు.

# నేడు జర్ణలిస్టుల మెగా వైద్య శిబిరం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు ) రంగారె డ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో లిఖిత డయాగ్నస్టిక్ సెంటర్‌వారి సౌజన్య ంతో గురువారం జర్ణలిస్టుల మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు టియూడబ్ల్యుజె - ఐజెయు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారా యణ, ఉపాధ్యక్షులు నరసింహ, హెల్త్ కన్వీనర్ రచ్చ శేఖర్‌లు వెల్లడించారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో గల లిఖిత డయాగ్నస్టిక్ సెంటర్ ఆవరణలో గురువారం ఉదయం 10 గంటల నుంచి ఎల్బీనగర్ నియో జకవర్గంలోని వర్కింగ్ జర్ణిలిస్టులకు ఉచితంగా మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. లిఖిత డయాగ్నస్టిక్ యజమానులు డా. ఎ.వి. నాయుడు, డాక్టర్ శ్రీధర్ రెడ్డి ల ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య శిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకోవాలని విన్నవించారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం సంపూర్ణ మద్దతు

## రాష్ట్ర అధ్యక్షులు జోరిగల శ్రీనివాస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈనెల 24 న హైదరాబాద్, ఇందిరా పార్క్ వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమానికి రాష్ట్రంలోని మహేంద్ర బంధువులందరూ హాజరుకావాలని మేదర మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జరిగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీ రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలనీ, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఉపవర్గీకరణ చేపట్టాలనీ, రాష్ట్ర అసెంబ్లీ ఇప్పటికే ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ కేంద్రం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందనీ, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు మాత్రం రాత్రికి రాత్రే అమలు చేశారని, కానీ బీసీలకు మాత్రం ఆరు నెలలైనా నిర్ణయం లేదని, ఇది ఘోర అన్యాయమని శ్రీనివాస్ అన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానానికి ఆమోదముద్ర వేయాలనీ, రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాకానీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి తేవాలని మహేంద్ర సంఘం అభిప్రాయం చేసింది. విద్య, ఉద్యోగ రంగాల్లోలాగే స్థానిక సంస్థలలో కూడా బీసీల ఉపవర్గీకరణ తప్పనిసరి అని, దాంతోనే మేదరి జాతి వంటి అత్యంత వెనుకబడిన వర్గాలకు తగిన అవకాశాలు లభిస్తాయనీ అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న ప్రతి ఉద్యమానికి మేదరి మహేంద్ర సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందనీ పేర్కొన్నారు.అదేవిధంగా మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించాలని, వృత్తుల్లో మార్పులు వచ్చిన దృశ్య నూతన ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. రాబోయే రోజుల్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తమ వంతు కార్యాచరణ రూపొందించుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ప్రచారం

## హాజరైన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీజూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ యాత్ర యాదగిరి నగర్ పరిధిలో ఘనంగా జరిగింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. లంకల దీపక్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, పారదర్శకత కోరుకుంటున్నారు. బీజేపీ మాత్రమే నిజమైన మార్పు తీసుకురాగలదు. ప్రతి ఇంటికీ చేరి ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాది" అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ప్రజల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయం అని స్పష్టమవుతోంది. పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా మద్దతు మరింత పెరుగుతోంది" అని పేర్కొన్నారు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మోదీ మళ్లీ సర్కార్ నినాదాలతో ప్రాంతం మార్మోగించారు.

# దుండిగల్ సరస్వతి విద్యా మందిర్‌కు సాహితి కలివేముల రూ.50 వేలు విరాళం

మియాపూర్,మేజర్ న్యూస్ : బీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కలివేముల మనోహర్ కుమార్తె సాహితి తన జన్మదినం సందర్భంగా గత 10 సంవత్సరాలుగా పలు అభివృద్ధి పనులకు తన ఒక నెల జీతం విరాళంగా అందజేస్తూ వస్తుంది.ఈ ఏడాది దుండిగల్ శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి రూ.50వేల చెక్కును పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ కి విరాళంగా అందజేసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రధాన కార్యదర్శి మహేష్,యాదగిరి కలివేముల, మహాలక్ష్మి,మంజుల,మనోహర్ కలివేముల పాల్గొన్నారు.




# ఘనంగా మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం మజీద్ బండలోని ఆయన నివాసంలో ఘనంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సన్మానించారు. అనిల్ కుమార్ యాదవ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో యూనియన్ సభ్యులకి యూనిఫామ్ లను అందజేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా విచ్చేసిన మహిళలకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన

## ఈ నెల 22వ తేదీ నుంచి జనవరి 01 వరకు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వేదశాస్త్ర అయ్యప్ప స్వామి గుడిలో అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన కార్యక్రమం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2.00 గంటల వరకూ ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభమై జనవరి 1వ తేదీవరకు అన్న సమారాధన జరగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున కమిటీ సభ్యులు మరియు భక్తులు అందరూ విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేసి, స్వామి వారి సేవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ప్రసన్నాంజనేయ స్వామి కమిటీ కోరారు.

# రిఫ్లెక్షన్స్ ఆఫ్ జాయ్ డిజిటల్ సంబరాలు

అమీర్ పేట,మేజర్ న్యూస్: దీపావళి నేపథ్యంతో రిఫ్లెక్షన్స్ ఆఫ్ జాయ్ డిజిటల్ ప్రచారం నిర్వహిస్తోంది.ఈ ప్రచారం ద్వారా వేడుకలు జరుపుకునేందుకు ఇనార్బిట్ మాల్ కు రావాలని ప్రజలను ఆహ్వానిస్తోంది. ప్రచార విషయమై నిర్వాహకులు మాట్లాడుతూ 2004లో మాల్ ప్రారంభమైనప్పటి నుంచి కేవలం షాపింగ్ కేంద్రంగానే కాకుండా ప్రజల జీవితాల్లో తమదైన ముద్ర వేసేందుకు ఎల్లప్పుడూ ముందున్నామన్నారు.వారి మనస్సులో ఆనందాన్ని నింపేందుకు ప్రతి పండుగకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం అన్నారు.అందుకు ప్రతిరూపమే రిఫ్లెక్షన్స్ ఆఫ్ జాయ్ కార్యక్రమం అని పేర్కొన్నారు.దీపావళి పండుగ కేవలం దీపాలు,షాపింగ్ కే పరిమితం కాకుండా కొత్త జ్ఞాపకాలను పంచే వేడుకగా మార్చేందుకు ఇనార్బిట్ మాల్ లో కళాత్మక ఏర్పాట్లు, వేడుకలను జరుపుతున్నామని వెల్లడించారు.

## తెలంగాణ రైజింగ్ -20247 సర్వేలో జిల్లా ప్రజలు -ఉద్యోగులు పాల్గొనాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకోసం ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్-2047 సిటిజన్ సర్వేకు ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. 2047 సంవత్సంనాటికి దేశ స్వాతంత్యానికి వందేళ్లు పూర్తిఅవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏలా ఉండాలో ప్రజలనుంచి తగిన సలహాలు,సూచలను స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ -2047 సిటిజన సర్వేను నర్విహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈనెల 25వ తో సర్వే ప్రక్రియ ముగుస్తుందని,ప్రతి ఒక్కరు తమ వెబ్‌సైట్‌ను సందర్శించి,తమ అమూల్యమైన సలహాలు,సూచనలను అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# సదర్ సమ్మేళనంలో "ఉప్పల" సందడి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ కేంద్రంలో స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర సమ్మేళనం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్ ఆహ్వానం మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా యాదవులందరికీ సదర్ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, సి ఐ ఆర్ సి ఐ ఈ ఇన్స్పెక్టర్ జానీ, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతను పెంచేలా సదర్ ఉత్సవాలు : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : యాదవుల్లో ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా సదర్ ఉత్సవాలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యులు బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ నేడు వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించనున్న సదర్ సమ్మేళనానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, నిర్వాహకులు బాల్ రాజ్, రవి, నాయకులు వెంకటేష్, సల్లావుద్దీన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో మ్యాన్ హెూల్స్ మరమ్మతు చేయించిన బీఆర్ఎస్ నేత తోట నాగేష్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకామయి కాలనీలో పాడైపోయిన మ్యాన్ హెూల్స్ ను బీఆర్ఎస్ నేత, కాలనీ మాజీ అధ్యక్షుడు తోటనాగేష్ తన సొంత డబ్బులతో మరమ్మతు చేయిం చారు. ఈ కాలనీలో గత కొంత కాలంగా డ్రైనేజీ ప్లాస్టింగ్ సరిగ్గా లేకపోవడంతో ఎలుక లు ఇండ్లలోకి చొరబడి, గోడలు, బేస్మెంట్ లకు నష్టం కలిగించాయి. ఈ సమస్యను గుర్తించిన తోట నాగేష్, తన సొంత డబ్బులు వెచ్చించి సుమారు పది మ్యాన్ హెూల్స్‌ను మరమ్మతు చేయించారు. శిథిలమైన డ్రైనేజీ మెయిన్ హెూల్స్ సమస్యను బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు తోట నాగేష్ చొరవతో పరిష్కారం కావడం తో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా స్థానికులు తోట నాగేష్ సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞ తలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్ల వేళలా ముందు ఉంటానని తోట నాగేష్ స్పష్టం చేశారు. ద్వారకామయి కాలనీలో ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన కు చెప్పాలని, వాటిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళి ఆయన సహాకారంతో పరి ష్కరిస్తానని తెలి పారు. ఇలాంటి సమస్యల శాశ్వత పరిష్కా రం కోసం జీహెచ్ఎంసీ అధికారులు కూడా సత్వరమే స్పందించాలని, అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని తోట నాగేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకమయి



కాలనీ ప్రధాన కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల ఐఏఎస్‌గా పేరు తెచ్చుకొన్న ఎస్.ఆర్. శంకరన్ సేవలు అనితరసాధ్యమైనవి

- గురుకుల విద్యాలయంలో ఘనంగా ఎస్.ఆర్. శంకరన్ జన్మదిన వేడుకలు
- పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నిరుపేదల ఐఏఎస్‌గా పేరు తెచ్చుకొన్న ఎస్.ఆర్. శంకరన్ సేవలు అనితరసాధ్యమైనవి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం ఎస్.ఆర్. శంకరన్ 91 జన్మదినం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ( బాలికల, బాలుర పాఠశాలలో ఎస్.ఆర్. శంకరన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఆర్. శంకరన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యూరోక్రాటిక్ అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఆయన ప్రతిభ అద్వితీయమైనది. పేదల అభ్యున్నతి కొరకు 120 జీవోలను ఆయన రూపొందించి విడుదల చేశారు. తన కీలక నిర్ణయాలతో వ్యవస్థలో విశేషమైన మార్పులు తెచ్చారన్నారు.తన జీవితం మొత్తం



దళిత, గిరిజన, అట్టడుగు వర్గాల సముద్ధరణకు పాటుపడ్డారు. వ్యక్తిగత జీవితం అంటూ లేకుండా పూర్తిగా సమాజానికే అంకితం అయ్యారు. విశ్రాంత జీవితంలో కూడా పేదలకు అండగా నిలబడ్డారు అని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యా రంగంలో పలు విప్లవాత్మక చర్యలు చేపట్టిందని తెలిపారు.గౌలి దొడ్డిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ డ్రైనేజి ఔట్ లేట్ సమస్య పరిష్కారానికి రూ.1 ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశామని అతి త్వరలోనే పనులకు శంకుస్థాపన చేసి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.విద్యార్థుల కోసం మౌలిక వసతులు మరింత బలోపేతం చేస్తాం," అని అన్నారు. ఇక్కడి విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్రం, దేశం గర్వించే టట్లు ఎదగాలని తమ ఆకాంక్ష" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజన్న, ఉపాధ్యాయులు కల్పన,విద్యార్థులు నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, అనిల్, వేణు గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మోతె వెంకట్ రెడ్డి, నాగేంద్ర చారిలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మేడ్చల్ జిల్లా నుంచి మోతె వెంకట్ రెడ్డి, నాగేంద్ర చారిలు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఐజెయు ఎన్నికల ప్రక్రియలో మేడ్చల్ జిల్లా నుంచి బుధవారం ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి వారు ధన్యవాదములు తెలిపారు. జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన నాగేంద్ర చారి తెలిపారు.

### శాంతి భద్రతల పరిరక్షణకు కృషి : సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం తెలిపారు. బుధవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశంకి నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు కాంగ్రెస్ నాయకులు ఓబిసి రాష్ట్రీయ దళిత సేన గూడ ఐలయ్య గౌడ్, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్ బాబు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం మాట్లాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం చేకూర్చే విదంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.

# గొప్ప రంగస్థల నాటిక రచయిత

## కోదాటి లక్ష్మీనరసింహారావు

## జూలూరి గౌరీశంకర్



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 22: ప్రముఖ నాటక రచయిత కోదాటి లక్ష్మీనరసింహారావు రచనలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతాయని పూర్వ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, గ్రామ వెలుగు నాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో ప్రఖ్యాత నాటక రచయిత స్వర్గీయ కోదాటి లక్ష్మీనరసింహారావు, కెఎల్ రంగస్థలం జీవిత చరిత్ర డాక్యూమెంటరి చిత్ర ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం రవీంద్రభారతిలోని పైడి జయరాజ్ హాల్ లో నిర్వహించారు. కెఎల్ రంగస్థలం జీవిత చరిత్ర డాక్యుమెంటరీ చిత్ర ఆవిష్కరణను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూలూరి గౌరీశంకర్, రిటైర్డ్ ఐఎస్ అధికారి ఎం. విరెడ్డి మాట్లాడుతూ.. కోదాటి లక్ష్మీనరసింహారావు ఎంతో మంది నటులను తీర్చిదిద్దారని కొనియాడారు. విలువలతో కూడిన రచనలు చేశారని, నేటి తరం యువత కెఎల్ ఆదర్శంగా తీసుకుని మంచి రచయితలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎం.విరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ గ్రామాలలో కె ఎల్ జయంతి, వర్ధంతులు జరుపుకోవడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శశిధర్, కెఎల్ కుమారుడు కోదాటి వెంకటరమణ, వేముల వెంకటేశ్వర్లు, సినీదర్శకుడు నామాల రవీంద్రసూరి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## టెన్నిస్ ప్లేయర్ రాంకుమార్ రామనాథన్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని టెన్నిస్ ప్లేయర్ రాంకుమార్ రామనాథన్ అన్నారు. బుధవారం ఇండియన్ ప్రొఫెషనల్ ఏటీపీ టెన్నిస్ ప్లేయర్ రాంకుమార్ రామనాథన్ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ ప్లేయర్స్ తో కలిసి టెన్నిస్ ఆడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంతో పాటు పిటనెస్ పెంచుకోవడానికి టెన్నిస్ ఏంతో ఉపయోగ పడుతుందని అన్నారు. వెటరన్ టెన్నిస్ కు హెూట అందిస్తున్న సేవలను రాంకుమార్ అభినందించారు. ఈ టెన్నిస్ ఫ్రెండ్స్ మీట్ లో హెూటా ప్రెసిడెంట్ నంద్యాల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు లగ్గాని శ్రీనివాస్, సాక్షి రామ్ రెడ్డి, డా.సాంబశివరెడ్డి, రాంబాబు రాజు, జాకీర్, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఎయిడ్స్ అవగాహనపై బైక్ ర్యాలీని నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. లలితాదేవి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః డిస్టిక్ ఇంటిగ్రేటెడ స్ట్రాలజీ ఫర్ హెచ్.ఐ.వి./ఏయిడ్స్ (దిశ),రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి/ఏయిడ్స్ పై బుధవారం ప్రత్యేకంగా డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. లలితాదేవి అవగాహన ర్యాలీకి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. లలితాదేవి మాట్లాడుతూ అన్ని ఐసిటిసి కేంద్రాల్లో హెచ్.ఐ.వి. సిఫిలిస్ ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తూ,ఏ.ఆర్.టి. కేంద్రాల్లో హెచ్.ఐ.వి. మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారరు. లైంగిక వ్యాధులతో/గుప్త రోగాలతో బాధపడుతున్న వారికి డి.ఎస్.ఆర్.సి. కేంద్రాల్లో ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు. హెచ్.ఐ.వి. వచ్చిన గర్భిణి స్త్రీనుంచి బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా ఆధునిక చికిత్సను అందిస్తున్నామని, టి.బి. ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో అన్ని మారుమూల ప్రాంతాలకు సంచార వాహనంద్వారా ఉచితంగా ఎక్స్‌రే పరీక్షలుకూడా నిర్వహించి,టిబి ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. డిబిటికింద మంచి పోషక ఆహారం తీసుకునేందుకు ప్రభుత్వంనుంచి నేరుగా రోగి బ్యాంకు ఖాతాకు డబ్బులు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి ,జిల్లా టి.బి.అధికారి డా. పాపారావు,డబ్ల్యు.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. శ్రీషణ,మెడికల్ ఆఫీసర్ డా. ఆయేషా, దిశ సి.పి.ఎం. నరేందర్, సి.ఎస్.ఓ. రమేష్, దిశ సిబ్బంది,టి.బి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన వారిమీద కఠినమైన చర్యలు తీసుకుంటాం-ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః విద్యార్థులారా మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని,మీ తల్లిదండ్రులు కలలుగన్న వారి కలలను నిజం చేస్తారా....లేకపోతే, ర్యాగింగ్‌కు పాల్పడి, మీ బంగారు భవిష్యత్తును చేతులారా నష్టపరుచుకుంటారో మీరే తెల్చుకోవాలని,ఏవరైతే కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడితేమాత్రం వారిమీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి హెచ్చరించారు. బుధవారం గాంధీ మెడికల్ కాలేజీలో జరిగిన మొదటి సంవత్సరం విద్యార్థుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఎంతో కష్టపడి సంపాదించిన మెడికల్ సీటు ఎంతో విలువైనదని,మీ భవిష్యత్తుకూడా మీ చేతుల్లోనే ఉందన్నారు. డాక్టర్ వృత్తిలో రోగులను ఎంతో సానుభూతితోచూసి,వారికి సేవలు అందించవల్సి ఉంటుందని,రోగులు డాక్టర్లను దేవుడిగా గౌరవిస్తారన్నారు. కళాశాలలో సీనియర్స్‌తో పరిచయాలు కలిగ,కొత్త అనుభవాలు పంచుకోవడ మంచిదే కాని ఏవరైనా ర్యాంగింగ్‌కు,కొత్తగా విచ్చేసిన విద్యార్థులను ఇబ్బంది కలిగిస్తేమాత్రం,ఆలాంటివారిమీద వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, కళాశాల ప్రిన్సిపాల్,మీ ప్రొఫెసర్,లేదా పోలీస్ శాఖను సంప్రదించాలన్నారు. మానసికంగా,శారీరకంగా ఏవరైనా ఇబ్బంది పెడితే, వెంటనే కళాశాల పరిపాలన అధికారికి, పోలీసులకు తగిన సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయంలో మెడిల్ టోల్ ఫ్రీ నెంబర్ లేదా 100కు కాల్ చేయవచ్చన్నారు. ఏలాంటి పరిస్థితుల్లోను సూసైడ్ వంటి వాటికి పాల్పడవద్దని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలాంటి వారిని కాలేజీనుంచి డి స్మిస్‌చేసి,ఇతర విద్యా సంస్థల్లో చేరకుండా ఉండేందుకు అడ్డుకట్టపడుతుందని ఆయన హెచ్చరించారు. ర్యాంగింగ్ యాక్ట్ -1997 కింద ర్యాంగింగ్‌ను ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లోపలగాని, బయటగాని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌ను వాడకూడదని, డ్రగ్స్‌ను వాడిన,కలిగిఉన్న లేదా ఇతరులకు సరఫరా చేసిన వారిమీదకూడ కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్‌అలవాటు మీ భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని,సోషల్ మీడియా వాడేటప్పుడు జాగ్రత్తలుకూడా తీసుకోవాలని, మీ వ్యక్తిగత వివరాలు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దన్నా. సోషల్ మీడియాలో ఏవరైనా బెదిరించిన,ఆ బ్లాక్ మెయిల్ చేసిన లేదా డబ్బు డిమాండ్ చేసిన వెంటనే తమ పోలీసులకు తగిన సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని,కష్టపడి చదివి,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రజల ఆదరణను చూరగొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. ఇందిర, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. డా. వాణి,ఆర్.ఎం.ఓ.-1 డా. శేషాద్రి,వైస్ ప్రిన్సిపాల్ డా. రాజారావు, చిలకలగూడ డివిజన్ ఏ.సి.పి. కె. శశాంక్‌రెడ్డి,చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్‌తోపాటు మెడికల్ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మనసురాబాద్‌లో ఘనంగా సదర్ సమ్మేళనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజిలో రాము యాదవ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ లో వేణు యాదవ్, శ్యామ్ యాదవ్, అఖిల్ యాదవ్, వారి మిత్రులతో కలిసి సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మనసురాబాద్ డివిజన్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన యాదవులకు సదర్ శుభాకాంక్షలు తెలిపారు.

## అగర్వాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో దీపావళి పూజలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని అబిడ్స్ లో ఉన్న అగర్వాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో దీపావళి పూజ నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ పూజల్లో అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశాన్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సీమా జైన్, ఖజానాదారు అచల్ గుప్తా, ముకుంద్‌లాల్ అగర్వాల్, సురేష్ అగర్వాల్, కె.పీ. అగ్రవాల్, సంతోష్ టాంటియా, అశోక్ ఆర్. దాణీ, బిక్కీ సారాఫ్, రాజేంద్ర అగర్వాల్, రాకేశ అగర్వాల్, నరేష్ బన్సల్, సంతోష్ అగర్వాల్, దీపా అగర్వాల్, సుమన్ అగర్వాల్, కార్యాలయ నిర్వాహకుడు పవన్ దోకానియా, శీతల్ అగర్వాల్ , రాజు, శివ, రఘు తదితరులు హాజరయ్యారు.

# ఆడబిడ్డపై కాంగ్రెస్ చిల్లర నాటకాలా

## బిఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ఫైర్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణాంతరం వచ్చిన జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీకి గెలిచే మ్మెఖంలేక చిల్లర రాజకీయాలకు తెరతీసిందని బి లఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ఫైరయ్యారు. మాగంటి గోపీనాథ్ కుమారుడిని అంటూ అనామకుడితో ఫిర్యాదు చేయుంచిన కాంగ్రెస్ పార్టీ నేడు కొన్నింటికి సమాధానాలను జూబ్లీహిల్స్ ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు. ఈ కుమారుడు ఇన్ని ఏండ్లు ఏడ పోయాడు, మాగంటి తన తండ్రే అయితే తండ్రి అంత్యక్రియలపుడు ఎక్కడ దాక్కున్నాడు. రాజకీయంగా దమ్ములేక నైతికంగా సునితమ్మ గెలుపును అంగీకరించి ఆడబిడ్డపై దొంగనాటకాలకు తెర తీశారా అని ప్రశ్నించారు. భర్తలేని దుఖంతో ఏడిస్తే మంత్రి హోదాలో ఉండి దొంగ ఏడుపు అంటడు ఒకడు, తండ్రి ఆశయం కోసం కూతురు కాలు విరిగిన ప్రచారం చేస్తుంటే ఓర్వలేక అక్రమ కేసులు బనాయిస్తున్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారు కాంగ్రెస్ కి కచ్చితంగా బుద్ధి చెప్తారు అని డా. ఎర్రోళ్ళ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ క్యాంప్

### : రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :క్యాంపు జర్నలిస్టుల సంక్షేమానికి మాటాల్లో కాకుండా చేతల్లో చూపేది టీయూడబ్ల్యూజే –ఐజేయూ మాత్రమేనని నిరూపిస్తూ జర్నలిస్టుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తున్నట్లు యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి మేకల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మొగిలి నరసింహా, హెల్త్ క్యాంపు కన్వీనర్ ఆర్.శేఖర్ లు తెలిపారు. ఎల్ బి నగర్ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఈ నెల 23 న మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చైతన్య పురి లోని లిఖిత డయాగ్నస్టిక్ లో మొట్టమొదటగా ఎల్ బీ నగర్ నియోజకవర్గ జర్నలిస్టుల కోసం లిఖిత డయాగ్నస్టిక్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ లో జిల్లా అంతా చెపడతామన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ ఇటేల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్సీ బొగ్గరపు దయా నంద గుప్తా, మాజీ ఎంపీ మధు యాస్కి, రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి,, ఐజేయు జాతీయ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ,కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర మఫిసిల్ కమిటీ కన్వీనర్ పేపర్ శ్రీనివాస్,జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని తెలిపారు.

## నల్లగండ్ల కూరగాయల మార్కెట్ ని... మోడల్ మార్కెట్‌గా ఆధునీకరిస్తాం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ను బుధవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసి ఏఈ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యాపారస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా పునర్నిర్మించే దిశగా గొప్ప సంకల్పంతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, %ూాఎణజ% ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రషీద్, మహమ్మద్ అజీమ్, సురేష్ రాథోడ్, రాజు, మొయిన్, దాదు, దత్త రెడ్డి, షరీఫ్, లాల, చందు మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

